తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాద్రాద్రి భువనగిరి
శనివారం 22 నవంబర్ 2025 | పేజీలు : 8


Follow :

## పేదల ఆశా కిరణం డాక్టర్ కృష్ణ

- ఇప్పటివరకు 108 ఉచిత ఆపరేషన్లు
- డాక్టర్ కృష్ణను అభినందిస్తున్న ప్రముఖులు






**దేవరకొండ, నవంబర్ 21(జనంసాక్షి)**
దేవరకొండ పట్టణంలోని ప్రముఖ సాయి సంజీవని మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ తరుపున డా. కే.కృష్ణ శుక్రవారం 8 మంది పేదలకు ఉచిత కంటి శస్త్ర చికిత్స చేపించి మానవత్వాన్ని చాటుకున్నారు. 50 వేల రూపాయలు ఖర్చుతో కూడుకున్నటువంటి కంటి ఆపరేషన్లు కంటి వైద్యులు డాక్టర్ అమర్ శస్త్ర వైద్యులచే ఉచిత ఆపరేషన్లు చేసి పేదలకు ఆర్థిక చేయూత అందించారు.దేవరకొండ నియోజకవర్గం లో డాక్టర్ కృష్ణ వైద్య రంగంలో పరిచయం అక్కర్లేని పేరు. వైద్యశాలకు తన ఇంటిపేరునే కాదు సమాజ సేవకుడు నిలయం చేసిన అరుదైన యువ వైద్య కిశోరం. నచ్చిన వైద్యవృత్తినే దైవంగా భావిస్తూ పలువురు మెచ్చే సేవా కృషివలుడిగా పేరు ప్రఖ్యాతలు సంపాదించు కుంటున్నారు. మానవసేవే మాధవసేవ అక్షరాల అద్దం పట్టేలా అనేక సేవలు చేస్తున్న వ్యక్తి అనేకమందికి ఉచిత ఆపరేషన్లు చేస్తూ నలుగురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. సాయి సంజీవని మల్టీ స్పెషాలిటీ తన ఆసుపత్రిలో 100 కు పైగా ఉచిత



ఆపరేషన్లు, 8 ఉచిత కంటి ఆపరేషన్లు చేసిన డా. కృష్ణ జనం సాక్షితో మాట్లాడుతూ తాను తలపెట్టిన మహోత్తర ఉచిత ఆపరేషన్ల వెనుక తన సతీమణి డాక్టర్ ధనలక్ష్మి ప్రోత్సాహం ఎంతో ఉందని అన్నారు. సాధించిన విజయాలను సంపాదించిన సంపదకు తగిన విలువ దక్కేది అది పదిమందికి పంచినప్పుడే. అభాగ్యులకు అండగా నిలబడినప్పుడే అని అన్నారు. ప్రతి ఒక్కరూ ఇలాంటి కార్యక్రమాలు చేస్తేనే మానవత్వానికి మనమందరం చాటినట్లు అవుతుందని, మనకు వీలైనంత సహాయం ఎదుటివారికి చేసినప్పుడే వచ్చే ఆనందాన్ని విలువ కట్టలేమని అన్నారు. ప్రతినెలా నిరుపేదలకు ఉచిత ఆపరేషన్లు చేస్తున్న డాక్టర్ కృష్ణకు, తన వెన్నంటి ఉండి ప్రోత్సహిస్తున్న తన సతీమణి డాక్టర్ ధనలక్ష్మి కి దేవరకొండ ప్రజానీకం సోషల్ మీడియాలో ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నారు.

## ప్రజానాట్యమండలి జిల్లా 8వ మహాసభలు జయప్రదం చేయండి

### ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి



**మర్రిగూడ, నవంబర్ 21 (జనంసాక్షి)**
ప్రజానాట్యమండలి జిల్లా 8వ మహాసభలు జయప్రదం చేయాలని ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి కోరారు. మర్రిగూడ మండలంలోని లెంకలపల్లి గ్రామంలో శుక్రవారం ప్రజానాట్య మండలి నల్లగొండ జిల్లా 8 వ మహాసభల కరపత్రం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ దశాబ్దాల ప్రజా చైతన్య ప్రవాహం ప్రజానాట్యమండలి ప్రజానాట్య మండలని అన్నారు. నీటికీ చలనం ఉంటేనే ఏటికి వరదొస్తుంది నిప్పున జ్వలనం ఉంటేనే గుప్పున మంటొస్తుంది అని అంటారు. సినారే నీటికి చైతన్యం-చలనం, నిప్పుకు చైతన్యం జ్వలనం ప్రకృతికైనా సమాజానికైనా ఈ చైతన్యమే పూర్వ గమన సాధనం ఆ చైతన్యానికి ప్రతిరూపంగా 82 సంవత్సరాలు ప్రజల జీవితంలో విడదీయ రాని భాగమై వ్యక్తికరించే సువిషాల మధ్యమం ప్రజానాట్యమండలి అని అన్నారు. అక్కడ విజ్ఞానం వికాసం వినోదం విషాదం సంతోషం సుఖం దుఃఖం సాహసం సౌందర్యం వంటి అనేక చైతన్యాలకు దర్శిస్తాడు మనిషి ఆ దర్శనం ఎంత విస్తృతమైతే ఎంత ఉన్నతమైతే చైతన్యం అంతటి ప్రవాహ వేగం అందుకుంటుంది అది నేటికీ అతి ముఖ్య సామాజిక అవసరం అని వారన్నారు. ఈ నేపథ్యంలో నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఉన్న గ్రామీణ జానపద కళాకారులకు తట్టి లేపేందుకు కళాకారుల్లోని చైతన్యాన్ని నింపేందుకు నైజాం నిరంకుశంతో పై పాటలతో తూటాలై పేలినజానపద మాడుగులపల్లి మండల కేంద్రంలో 2025 డిసెంబర్ డిసెంబర్ 6 7 తేదీలలో జిల్లా ఎనిమిదవ మహాసభలు మరియు జానపద ప్రజా సంస్కృతిక ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ ఉత్సవాలకు గ్రామీణ జానపద కళాకారులు ఆటపాట పల్లె సిద్దులు దప్పుల దరువులు కోలాటం బుర్రకథలు ఒగ్గు కథలు పాటలతో సాంస్కృతిక జాతర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డిసెంబర్ 6న మొదటిరోజు వెయ్యి మందితో ప్రజాసంస్కృతిక జానపద ఉత్సవాలు నిర్వహిస్తున్నట్టు డిసెంబర్ 7న మహాసభ 500 మందితో నిర్వహిస్తున్నట్టు వారు తెలిపారు ఈ మహాసభలు విజయవంతం చేయాలని కరపత్ర ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమడలి మండల కార్యదర్శి ఏర్పుల ఎల్లయ్య, ఏ ప్రభాకర్, ఏ రమేష్, సిద్ధార్థ, వంశీ, గణేష్, నాగరాజు, రాజేష్ చింటూ,తదితరులు పాల్గొన్నారు.

## మర్రిగూడ ప్రభుత్వ ఏ ఆసుపత్రిని సందర్శించిన డిసిహెచ్ఎస్ మాతృ నాయక్..



**మర్రిగూడ, నవంబర్ 21(జనంసాక్షి)**
మర్రిగూడ మండల కేంద్రంలోని 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని శుక్రవారం డిసిహెచ్ఎస్ మాతృ నాయక్ సందర్శించారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో వార్డులలో చికిత్స పొందుతున్న రోగులను కలిసి అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలోని ఫార్మసీ , ఎక్రే, డయాలసిస్ విభాగాలను ఆయన పరిశీలించారు. ఆసుపత్రికి అవసరమైన 2 ఆక్సినేటర్లు, 4 వీల్ చైర్లను త్వరలోనే అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ శంకర్ నాయక్. వైద్య అధికారి శాలిని ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## యూనిటీ ఫార్మసీ కళాశాలలో ఘనంగా జాతీయ ఫార్మసీ వారోత్సవాలు



**భువనగిరి, నవంబర్ 21(జనంసాక్షి)**
భువనగిరి పట్టణ పరిధి రాయగిరి లో గల యూనిటీ ఫార్మసీ కళాశాలలో 64వ జాతీయ ఫార్మసీ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అంపటి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నవంబర్ మూడో వారంలో ఇండియన్ ఫార్మసిటికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దేశమంతట జాతీయ ఫార్మసీ ఉత్సవాలను ఒక కొత్త థీమ్ తో జరుపుకుంటారని, ఈ సంవత్సరం ఫార్మసిస్ట్స్ ఎస్ అడ్వకేట్స్ ఆఫ్ వాక్సినషన్స్ అనే థీమ్ తో దేశమంతట జరుపుకుంటున్నారని, ఆరోగ్యమైన జాతి నిర్మాణం లో ఫార్మసిస్టుల పాత్ర కీలకమని, ప్రతి ఫార్మసిస్టు నిబద్ధతతో కూడిన సేవ అందించాలని మాట్లాడినారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతి ప్రధానం చేసినారు. ఈ ఉత్సవాలలో కళాశాలల డైరెక్టర్ శ్రీ గోవర్ధన్ రెడ్డి , పీజీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎంఎస్ సరిత , కళాశాల ఏవో శ్రీమతి సునీత, కళాశాల ఉపాధ్యాయ బృందం ఎండి ఇస్మాయిల్, రాజీవ్, ప్రియాంక, నాగరాజు, అనిత, శ్రీలత, మహేష్, అహ్మద్, బాలరాజు, పారిజాత, అమూల్య, శ్వేత ,మోహిని, మౌనిక, ఉమా, రవీందర్, కృష్ణ ,మల్లేష్, మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సత్వర న్యాయం అందించడం కోసం కృషి చేస్తా

### అదనపు జిల్లా న్యాయమూర్తి డాక్టర్ ఎం రాధాకృష్ణ చౌహాన్



**హుజూర్ నగర్, నవంబర్ 21 (జనంసాక్షి):** కక్షిదారులందరికీ సత్వర న్యాయం అందించడం కోసం తన వంతు కృషి చేస్తానని అదనపు జిల్లా న్యాయమూర్తి డాక్టర్ ఎం రాధాకృష్ణ చౌహన్ అన్నారు. శుక్రవారం హుజూర్ నగర్ రెండవ అదనపు జిల్లా కోర్టుకి ఇంచార్జ్ న్యాయమూర్తిగా వచ్చిన డాక్టర్ ఎం రాధాకృష్ణ చౌహాన్ కి హుజూర్ నగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పూల బొకేలతో, గజమాలతో ఘనంగా సత్కరించారు. న్యాయమూర్తి చౌహాన్ మాట్లాడుతూ జిల్లా పరిధిలో అదనపు జిల్లా న్యాయమూర్తిగా పనిచేయడం తన అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ పి మారుతి ప్రసాద్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి అయోషా షరీన్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు సాముల రాంరెడ్డి , ప్రధాన కార్యదర్శి చనగాని యాదగిరి, ఉపాధ్యక్షులు జక్కుల నాగేశ్వరరావు, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రోజు 120 మంది పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలి

### డీఎంహెచ్ఓ డాక్టర్ వెంకట రమణ



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
ప్రతి రోజు 120 మంది పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలనిడీఎంహెచ్ఓ డాక్టర్ వెంకటరమణ అన్నారు. శుక్రవారం ఆర్ బీకెఎస్ టీమ్ తో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. స్క్రీనింగ్ చేసిన ప్రతి విద్యార్థి వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని సూచించారు. సమయ పాలన పాటించాలని అన్నారు. హాజరు కానీ ప్రతి విద్యార్థిని కూడా గుర్తించి తప్పక స్క్రీనింగ్ చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్ బీకెఎస్ప్రోగ్రాం అధికారి డాక్టర్ కోటి రత్నం, డిప్యూటీ డెమో సంజీవరెడ్డి, ఆర్ బీకెఎస్ ఎంహెచ్ టీ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## డిప్యూటీ జిల్లా వైద్యధికారి పుట్ట శ్రీనివాస్

**పి.ఏ.పల్లి/గుడిపల్లి, నవంబర్ 21(జనంసాక్షి)**
గ్రామాలలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలనీ డిప్యూటీ జిల్లా వైద్యాధికారి పుట్ట శ్రీనివాసు సూచించారు.శుక్రవారం గుడిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో పలు రికార్డులను పరిశీలించారు.వైద్య సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు.రోగులకు అందుతున్న సేవలు,అత్యవసర చికిత్స,మందుల లభ్యత అంశాలపై పరిశీలించారు.రక్త నమూనాలో ఆటో ఎనలైజర్ మిషన్ పరీక్షల గురించి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు.గ్రామాలలో ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య సేవలు అందించాలన్నారు.గ్రామాలలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండ నివారణ చర్యలు చేపట్టి, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజల ఆరోగ్యం కాపాడాల్సిన బాధ్యత వైద్య సిబ్బందిపై ఉందన్నారు.పలు జాగ్రత్తలు పాటించడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.జలుబు,వైరల్ జ్వరం,డెంగ్యూ, మలేరియా,టైఫాయిడ్ లాంటి సీజనల్ వ్యాధుల ప్రభావాన్ని తగ్గించవచ్చని,ప్రత్యేక జాగ్రత్తలు పిల్లలకు రోగనిరోధక శక్తిని పెంచే పోషకాహారం ఇవ్వాలని అన్నారు.సీజనల్ వ్యాధుల టీకాలు సమయానికి వేయించాలన్నారు.సీజనల్ వ్యాధుల నివారణకు చర్యలు చేపట్టాలని ఆయన వైద్యులకు సూచించాడు.ఆయన వెంట గుడిపల్లి వైద్య అధికారి ప్రియాంక,వైద్య సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# అయ్యప్ప స్వాములకు అన్నదానం



**చౌటుప్పల్ నవంబర్ 21(జనం సాక్షి)**
పట్టణ కేంద్రంలోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అయ్యప్ప స్వామి నిత్యన్నదాన కార్యక్రమం కొనసాగుతోంది. అందులో భాగంగా శుక్రవారం బీమిడి ప్రదీప్ జీ - ప్రణతి, అభినవ కార్తికేయ, హరిణి బాయి, నర్సమ్మ కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మాలాధారులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షుడు కామిశెట్టి భాస్కర్ , వ్యవస్థాపక అధ్యక్షుడు బోబ్బిళ్ళ మురళి, ప్రధాన కార్యదర్శి చింతల సాయిలు,దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, చెన్నగోని అంజయ్య గౌడ్, కంచరకుంట్ల వెంకటరెడ్డి, ఉప్పు ఆంజనేయులు, తిరందస్ జగన్నాథం, ఉస్కాగుల నాగరాజు, కుంటల శశికాంత్, పాశం కృష్ణ, కొండమడుగు శ్రవణ్, అల్లి కృష్ణ, అమృతం అశోక్, గణేష్, ఎర్ర విక్రమ్, నరహరి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.





# చెకుముకి మండల స్థాయి సైన్స్ పోటీలో ప్రథమ బహుమతి సాధించిన అభ్యాస్ విద్యార్థులు

**మేళ్లచెరువు (జనంసాక్షి)**
సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండల కేంద్రంలో ఉన్నటువంటి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు నిర్వహించిన చెకుముకి మండల స్థాయి సైన్స్ పోటీలలో మేళ్లచెరువు మండలానికి చెందిన వివిధ పాఠశాలలు పాల్గొనగా అభ్యాస స్కూల్ విద్యార్థులకు ప్రథమ బహుమతిని గెలుపొందడం జరిగింది. గెలుపొందిన వారికి షీల్డలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చెకుముకి కమిటీ సభ్యులు వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థిని,విద్యార్థులు ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

# సీఎంఆర్ ఎఫ్ చెక్ లు పంపిణి చేసిన స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి



**భువనగిరి, నవంబర్ 21 (జనంసాక్షి)**
భువనగిరి పట్టణం లోని స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లొ లబ్ధిదారులు సీఎంఆర్ ఎఫ్ చెక్క లను అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడు ఈ చెక్ వల్ల పేద ప్రజలు కు లాభం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమం మండలం అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణ రెడ్డి, కనుకుంట్ల బాబు రావు, బండ సోమారం మాజీ సర్పంచ్ నానం కృష్ణ, చిక్కుల వెంకటేష్ తదితరులు పాల్గున్నారు.




# మై హోమ్ సిమెంట్ పరిశ్రమకు ప్లాటినం అవార్డు

**మేళ్లచెరువు, (జనంసాక్షి):**
స్థానిక మై హోమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ వారికి "ఆక్యుపేషన్ హెల్త్ అండ్ సేఫ్టీ విభాగంలో ప్లాటినం అవార్డు వచ్చిందని మై హోమ్ సంస్థ యూనిట్ హెడ్ యన్ శ్రీనివాసరావు శుక్రవారం తెలిపారు. ఎపెక్స్ ఇండియా ఫౌండేషన్ వారు ఉదయపూర్లో నిర్వహించినటువంటి భారతదేశంలో ఉన్న సిమెంట్ ఇండస్ట్రీస్ కేటగిరిలో " ఈ అవార్డును సంస్థ ప్రతినిధి యన్ వేణు నాయుడు అందుకున్నారు. ఈ ప్రతిష్టాత్మక అవార్డు తమ సంస్థకు వచ్చినందుకు సంస్థ యూనిట్ హెడ్ యన్ శ్రీనివాసరావు అవార్డు రావడానికి కృషి చేసిన టీమ్ మెంబర్స్ అందరికీ అభినందనలు తెలియజేశారు. ఇటువంటి అవార్డులు భారతదేశంలోని మంచి ప్రతిభను కనపరిచిన పరిశ్రమలకు వస్తాయని ఆయన చెప్పారు.



# సమస్యల సాధనకై మత్స్యకారులు ఏకతాటిపై నిలవాలి

**నేరేడుచర్ల నవంబర్ 21(జనంసాక్షి)**
అన్ని రంగాలలో వెనుకబడి ఉన్న మత్స్యకారుల సమస్యల సాధనకై అందరూ ఏకతాటిపై నిలవాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని మండల ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు టి శ్రీకాంత్ అన్నారు. ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం, తెలంగాణ ముదిరాజ్ మహాసభ 11వ వార్షికోత్సవం సందర్భంగా తెలంగాణ ముదిరాజ్ మహాసభ నేరేడుచర్ల మండల అధ్యక్షుడు టి శ్రీకాంత్ జెండా ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేపల వృత్తి సంరక్షణకు, మత్స్య సంపదను పెంపొందించేందుకు ప్రతి యేటా నవంబర్ 21న ప్రపంచ మత్స్యకార దినోత్సవాన్ని జరుపు కుంటున్నట్లు వెల్లడించారు.ప్రపంచ వ్యాప్తంగా మత్స్య సంపదపై ఆధారపడిన కోట్లాదిమంది గంగపుత్రుల జీవనోపాధికి ఊతం ఇచ్చేందుకు ఈ దినోత్సవం దోహద పడుతుందని, వృత్తినే నమ్ముకొని జీవిస్తున్న మత్స్యకారులు తమ వృత్తిలో నైపుణ్యం సాధించినప్పుడే ప్రమాదాలను నివారించి మనుగడ సాధించవచ్చునని అన్నారు.మత్స్యకారుల అభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న వసతులను సద్వినియోగ పరుచుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని. వృత్తి ప్రాముఖ్యత, స్థిరమైన ఫిషింగ్ పద్ధతులు, వృత్తిలో మెలుకువలు నేర్చుకునే విధంగా ప్రోత్సహిస్తూ, ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికి చేరే విధంగా అవగాహన కల్పించాల్సిన బాధ్యత సొసైటీ సభ్యులపై ఉందన్నారు. వ్యవసాయదారులకు ఇస్తున్న ఐదు లక్షల బీమా మాదిరిగానే సాధారణంగా మృతి చెందిన మత్స్యకారులకు కూడా ప్రమాదభీమా వర్తింప చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ముదిరాజు కుటుంబ సభ్యులు పంగా శ్రీను,పర్వతనేని నాగేశ్వరరావు,చింతకాయల సూరయ్య,చంద్రయ్య, నాగరాజు,దొండ రాజు , లింగాల శ్రవణ్ ,తిక్కల యశ్వంతు,లింగాల సాయి, మత్స్యకార సొసైటీ ప్రధాన కార్యదర్శి కాసాని సైదులు,సొసైటీ సభ్యులు తాళ్ల వెంకన్న, నందిపాటి మట్టయ్య, ఇంజమూరి శ్రీను,ఈదయ్య తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కార్మికుల కోసం సమగ్ర శాసనచట్టం చేయాలి

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**



సంపదను సృష్టిస్తూ దేశానికి అన్నం పెట్టే వ్యవసాయ కార్మికులకు కేంద్ర ప్రభుత్వం సమగ్ర శాసన చట్టం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.నాగయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లాస్థాయి శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించి మాట్లాడారు.రెక్కల కష్టం చేసి సంపదను సృష్టిస్తున్న వ్యవసాయ కార్మికుల జీవనం దుర్భరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం భూమి లేని వ్యవసాయ కార్మికులకు ఏడాదికి 12వేల రూపాయలు ఇస్తామని వాగ్దానం చేసి, అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేయలేదని ఆరోపించారు.అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలన్నారు.వ్యవసాయ కార్మికులకు ఉచితంగా విద్య, వైద్యం అందించాలన్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సౌకర్యాలు మెరుగుపరచాలన్నారు.ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు,జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు, జిల్లా ఆఫీస్ బేరర్స్ సోమపంగా జానయ్య, నల్లమేకల అంజయ్య, జంపాల స్వరాజ్యం, వెంకటేశ్వర్లు,జిల్లా కమిటీ సభ్యులు ఆరే రామకృష్ణారెడ్డి, అంజపల్లి లక్ష్మయ్య, బచ్చలకూరి రాంచరణ్, వనం సోమయ్య, ఉయ్యాల పారిజాత, ఎడమ పద్మ, మేకల ఉపేందర్, బచ్చల కూర రామదాసు, కొల్లూరి బాబు, పులసరి వెంకట ముత్యం, చర్లపల్లి మల్లయ్య, కల్లేపల్లి భాస్కర్, గాజుల జానయ్య, సిగ శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి క్వింటాల్ బియ్యం అందజేత జువ్వి నర్సింహ్మా

**చౌటుప్పల్ నవంబర్ 21(జనం సాక్షి)**
మండలంలోని ధర్మోజిగూడెం గ్రామానికి చెందిన బద్రి పోషయ్య ఇటీవల మృతిచెందారు. విషయం తెలుసుకున్న యాదాద్రి భువనగిరి జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ వైస్ ప్రెసిడెంట్ జువ్వి నర్సింహ్మా మృతుడు పోశయ్య కుటుంబ సభ్యులను శుక్రవారం పరామర్శించారు. పోశయ్య మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మృతుని కుటుంబ సభ్యులకు క్వింటాల్ బియ్యం అందజేశారు. భవిష్యత్తులో ఆదుకుంటానని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాచకొండ భార్గవ్, బ్లాక్ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యుడు ఊదరి శంకర్, యువజన కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఊదరి నరసింహ, నాయకులు డాకోజి సతీష్, ఐతరాజు శ్రీకాంత్, వల్లబోతు నరేష్, జీడిమడ్ల కొండల్, దాసరి శేఖర్, వల్లబోతు సంపత్, బద్రి గణేష్ తదితరులు పాల్గొన్నారు.



కొండమల్లేపల్లి మండల కేంద్రంలో శ్రీ సీతారామాంజనేయ చంద్రమౌళీశ్వర హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో శుక్రవారం మండలానికి చెందిన పిల్లి చిన్న నరసింహ అలివేలు, వారి కుమారుడు సత్యనారాయణ పార్వతమ్మలు అయ్యప్ప స్వాములకు మహా అన్న ప్రసాదం నిర్వహించారు. అంతకుముందు ఆలయంలో వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పిల్లి చిన్న నరసింహ అలివేలు దంపతులకు అయ్యప్ప స్వాములు శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

**జనంసాక్షి, కొండమల్లేపల్లి.**

# విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం పెంపొందించాలి

## బహుమతులు ప్రధానం చేసిన హెచ్ ఎ రవీలాదేవి

**బూర్గంపహాడ్ నవంబర్ 21 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల కేంద్ర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడంలో భాగంగా శుక్రవారం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో విద్యార్థులకు చెకుముఖి పరీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు కె. వీరభద్ర రావు ముఖ్య అతిధిగా పాల్గని మాట్లాడుతూ సమాజం లో మూఢ నమ్మకాల పట్ల, శాస్త్రయ దృక్పథం పట్ల అవగాహన కల్గిఉండాలని విద్యార్థులను కోరారు. నకిరపేట ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు శేషాచార్యులు మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదేక శాస్త్రయి భావాలను ప్రచారం చెయ్యిడంలో నిర్విరామంగా కృషి చెస్తుందన్నారు. చెకుముఖి పరీక్ష మండల స్థాయిలో ఆంగ్లవిభాగం ప్రభుత్వ పాఠశాలల విభాగం లో బూర్గంపహాడ్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్యాలకు ప్రథమ స్థానం, పినపాక పట్టినగర్ పాఠశాలకు ద్వితీయస్థానం, ఆశ్రమ పాఠశాల విభాగంలో బూర్గంపహాడ్ మైనార్టీ స్కూల్ కు ప్రథమస్థానం, తెలంగాణ ప్రభుత్వ ట్రైబల్ వెల్ఫేర్ విద్యారులకు ద్వితియస్దానం, ప్రైవేట్ పాఠశాల విభాగంలో సారపాక కు చెందిన ప్రగతివిద్యానికేతన్ కు ప్రథమస్థానం, బూర్గంపహాడ్ న్యూసెంచరీ స్కూల్ కు ద్వితీయస్థానం, తెలుగు మీడియం విభాగంలో నకిరేపేట ప్రభుత్వ పాఠశాల విద్యార్యలకు ప్రథమ స్థానం, బూర్గంపహాడ్ ప్రభుత్వ బాలిక ఉన్నత పాఠశాలకు ద్వితియ స్థానం లభించింది. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉన్నతపాఠశాల ఆప్రధానోపాద్యాయురాలు ఎస్ రవీలాదేవి విద్యార్దులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యంలో జనవిజ్ఞాన వేదిక మండల సభ్యులు కామేశ్వరరావు, భయ్యా రాము, ప్రభుత్వం, ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్..

**నేరేడుచర్ల (జనంసాక్షి) :**
జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ పిఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల నందు కోఆర్డినేటర్ ఎం. సైదులు (ఎస్ఏ) నిర్వహించారు. ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి, పి.సత్యనారాయణరెడ్డి, ప్రధానోపాధ్యాయులు బట్టు మధు లు,లయన్స్ క్లబ్ అధ్యక్షులు కీత కనకయ్య చార్టర్ ప్రెసిడెంట్ కొనతం సీతారాంరెడ్డి, కోశాధికారి సరికొప్పుల నాగేశ్వరరావులతో కలిసి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ప్రభుత్వ పాఠశాలలలో ఇంగ్లీష్ మీడియం నందు ప్రథమస్థానం, జడ్పిహెచ్ఎస్ దాచారం ద్వితీయ స్థానం, పీఎంశ్రీ జడ్పిహెచ్ఎస్ నేరేడుచర్ల తెలుగు మీడియం నందు ప్రథమ స్థానం, జడ్పీహెచ్ఎస్ చింతకుంట్ల ద్వితీయ స్థానం, జడ్పీహెచ్ఎస్ మేడారం సాధించగా ప్రైవేట్ పాఠశాలల నుండి ప్రథమ స్థానం ప్రగతి విద్యాలయం,ద్వితీయ స్థానం పినాకిల్ పాఠశాల విద్యార్థులు సాధించారు, వారికి బహుమతులను లయన్స్ క్లబ్ సౌజన్యంతో అందించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు గుండా సత్యనారాయణ, బాల వెంకటేశ్వర్లు, విజ్ఞాన శాస్త్ర సహోపాధ్యాయులు ఆర్. శౌరి ,ఎం. జానకి, రాములు, ఎం.మాధవి, భానుమతి, చల్లా ప్రభాకర్ రెడ్డి ,రామాంజనేయులు, శ్రీనివాస్, రషీద్ ఖాన్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# జర్నలిస్టుల దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్ట్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కు ఆ సంఘ నాయకులు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆ సంఘ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అయితగాని రాంబాబు గౌడ్, బుక్క రాంబాబు మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న ఇండ్ల స్థలాలు, అక్రిడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు, మహిళా జర్నలిస్టులకు రాత్రిపూట రవాణా సౌకర్యం, రిటైర్డ్ జర్నలిస్టులకు పెన్షన్ వంటి సమస్యలను పరిష్కరించాలని అన్నారు.జర్నలిస్టులకు గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చలేదన్నారు.సీఎం రేవంత్ రెడ్డి వచ్చిన తర్వాత అయినా జర్నలిస్టులకు సముచిత స్థానం కల్పిస్తారని అనుకుంటే ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆయన ఇచ్చిన హామీలు అమలు కాలేదన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక జీవో తీసుకొచ్చి వెంటనే జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరారు.ఇప్పటికే అక్రిడిటేషన్ కార్డుల కాలపరిమితి ముగిసిపోయిన తిరిగి రెన్యువల్ చేసుకుంటూ వెళ్తున్నారే తప్ప కొత్తగా వచ్చినటువంటి జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు.ఇకనైనా ప్రభుత్వం జర్నలిస్టులకు సముచిత స్థానం కల్పించి, పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహ కార్యదర్శి ఎరుకల సైదులు గౌడ్, మోత్కూరి మధు, వేల్పుల ప్రవీణ్, గుడిపురి ప్రభాకర్, బుక్క ఉపేందర్, దోసపాటి అజయ్ గౌడ్, నాయిని రమేష్, వల్దాస్ శంకర్, ఉపేందర్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం పెంపొందించాలి

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
సూర్యాపేట పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర పాఠశాలలో నిర్వహించిన సూర్యాపేట మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబురాలలో జన విజ్ఞాన వేదిక పూర్వ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ అందె సత్యం ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రశ్నాపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు చెకుముకి సైన్ సంబరాలు ఎంతగానో దోహదపడుతాయని అన్నారు.అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ విద్యాసాగర్ మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక నిర్వహిస్తున్న ఈ చెకుముకి పరీక్షలు విద్యార్థులలో సృజనాత్మక, విశ్లేషణాత్మక శక్తి పెంపొందించేందుకు ఉపయుక్తంగా ఉంటాయని ఆకాంక్షించారు.ప్రభుత్వ, ప్రైవేట్, రెసిడెన్షియల్ విభాగాలలో 32 పాఠశాలల నుండి 96 మంది విద్యార్థులు పోటీ పడగా, కేటగిరీల వారీగా అత్యంత ప్రతిభను కనబరిచిన 6 పాఠశాలల జట్లను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేసి, ప్రశంస పత్రాలను అందజేశారు.జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు గోళ్ళమూడి రమేష్ బాబు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ విద్యాసాగర్, వైస్ ప్రిన్సిపల్ యాదయ్య, కన్వీనర్ వల్లపట్ల దయానంద్, తల్లాడ రామచంద్రయ్య, నాయకులు డి.నాగరాజు, సాలహ బేగం,ఉపాధ్యాయులు నరసింహారావు, లక్ష్మణ ప్రసాద్ నాయుడు, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.



# సామినేని హంతకులను అరెస్టు చేయాలి

## ఖమ్మం సీపీకి అఖిలపక్షాల నేతల వినతి పత్రం

## 21 రోజులైనా అరెస్టు చేయలేదని సీపీఐ (ఎం), బీఆర్ ఎస్, సీపీఐ, సీపీఐ (ఎంఎల్,) మాస్ లైన్, న్యూ డెమోక్రసీ నేతల విన్నపం

**ఖమ్మం, (జనంసాక్షి) :**
సీపీఐ (ఎం) రాష్ట్ర నాయకులు సామినేని రామారావు హంతకులను తక్షణమే అరెస్టు చేసి, చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని అఖిలపక్షాల నేతలు ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ కు శుక్రవారం వినతి పత్రం సమర్పించారు. అక్టోబర్ 31వ తేదీ ఉదయం 5.30 గంటల ప్రాంతంలో చింతకాని మండలం పాతర్లపాడు గ్రామానికి చెందిన సీపీఐ (ఎం) నాయకులు సామినేని రామారావును ఆయన ఇంటి వద్దనే కొట్టంలో హత్య చేశారని తెలిపారు. అదే గ్రామానికి చెందిన బొర్రా ప్రసాద్, కంచుమర్తి రామకృష్ణ, మద్దినేని నాగేశ్వరరావు, కండ్రా పిచ్చయ్య, కొత్తపల్లి వెంకటేశ్వర్లుతో పాటు మరికొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు కత్తులతో పొడిచి అతి దారుణంగా హత్య చేశారని రామారావు భార్య స్వరాజ్యం ఫిర్యాదు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. రామారావు ఉన్నంత కాలం గ్రామంలో సీపీఐ (ఎం) ను ఓడించటం సాధ్యం కాదని, రాజకీయ కక్షతో ఆ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కుట్ర పన్ని కిరాతకంగా హత్య చేశారని ఆరోపించారు. రామారావు హత్య జరిగి ఇప్పటికీ 21 రోజులు అవుతున్నా.. ఆయన సతీమణి స్వరాజ్యం హంతకులను స్వయంగా చూశానని చెబుతున్నా... వారి పేర్లతో సహా పిటిషన్ ఇచ్చినా ఇప్పటివరకు నిందితులను అరెస్టు చేయకపోవడం శోచనీయమని



పేర్కొన్నారు. రామారావు నిస్వార్ధ ప్రజానాయకులు, పాతర్లపాడు గ్రామానికి రెండుసార్లూ ఏకగ్రీవ సర్పంచ్ గా పని చేశారని వివరించారు. ఆయన సతీమణి సైతం ఒకసారి సర్పంచ్ గా పనిచేసిన విషయాన్ని గుర్తు చేశారు. పేదలకు సొంత భూములు పంచిన చరిత్ర వారికి ఉందన్నారు. రైతు సంఘం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రధాన కార్యదర్శిగా.. సుమారు 50 ఏళ్లపాటు సీపీఐ (ఎం) నాయకునిగా ఆయన కొనసాగిన విషయాన్ని ప్రస్తావించారు. ప్రస్తుతం తన స్వగ్రామంలో ఉంటూ గ్రామాభివృద్ధికి పాటుపడుతున్న రామారావును అన్యాయంగా హతమార్చారని తెలిపారు. హంతకులతో పాటు హత్యకు కుట్ర దాల్చిన వారిని అరెస్టు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సీపీని కలిసి వినతి పత్రం సమర్పించిన అఖిలపక్ష నేతల్లో సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, బీఆర్ ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా నాయకులు ఆవుల అశోక్, న్యూ డెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ, సీపీఐ (ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు మాచర్ల భారతి, బండి రమేష్, వై. విక్రం తదితరులు ఉన్నారు.

## జిల్లా స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ కు ఎంపికైన రమేష్ స్కై స్కూల్ విద్యార్థులు

పెనుబల్లి, నవంబర్ 21(జనం సాక్షి)
జిల్లాస్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ కు పెనుబల్లి మండలం పెనుబల్లి రమేష్ స్కై స్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారు. జనవిజ్ఞాన వేదిక తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాల్లో రమేష్ స్కై స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు, ఈ పోటీల్లో టెన్త్ విద్యార్థిని ఇనపాల సహస్ర , నైన్త్ విద్యార్థి సర్ఫరాజ్ అలీ ,ఎనిమిదవ తరగతి చదువుతున్న నల్లమోతు నిహిత శ్రీ, పాల్గొని మండల స్థాయి ప్రథమ బహుమతి గెలుచుకుని జిల్లాస్థాయి కి ఎంపికయ్యారు, ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, స్కూల్ కరస్పాండెంట్



కురువేటి లలిత భవాని, ప్రిన్సిపాల్ కురువేటి రమేష్ బాబు అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.

# కోయగూడెంలో ఈజీఎస్ పనుల ఎంపికపై గ్రామసభ

**టేకులపల్లి,నవంబర్ 21(జనంసాక్షి):**
మండలంలోని కోయగూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎంపీడీవో బైరు మల్లేశ్వరి శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామసభలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 2026 - 27, ఆర్థిక సంవత్సరంలో చేపట్టబోవు పనులు ఎంపిక కోసం రైతులతో సమావేశం అయ్యారు. దీంతోపాటు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాబడిన లబ్ధిదారులు మొదలుపెట్టని వారు రెండు మూడు రోజుల్లో ప్రారంభం చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. ఉపాధి హామీ కార్డుకు ఆధార్ కార్డు సంధానం ఈ- కేవైసీ( %వ-నిఎ%) చేయని వారూ వెంటనే పూర్తి చేసుకోవాలని ఎంపీడీవో సూచించారు.
కోయగూడెం గ్రామంలో ఉన్న మహిళలు ఇప్పటి వరకూ గ్రూప్ లో లేనట్లే ఐతే వెంటనే గ్రూపులలో జాయిన్ కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏ ఈ గణేష్, ఏపీఓ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి వసంత రావు, ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ భీముడు, ఫీల్డ్ అసిస్టెంట్ తేజావత్ లకన్, కాంగ్రెస్ నాయకులు, మాజీ



సర్పంచ్ కోరం సురేందర్, మహిళా సమాఖ్య సంఘ సభ్యులు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలి

## అఖిలపక్ష పార్టీల డిమాండ్

**టేకులపల్లి, నవంబర్ 21 (జనంసాక్షి):**
బిజెపి ప్రభుత్వం ఆపరేషన్ కగార్ తో కొనసాగిస్తున్న నరమేధాన్ని వెంటనే నిలిపివేయాలని అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో టేకులపల్లి మండల కేంద్రంలోని బోడు రోడ్డు సెంటర్లో శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. మావోయిస్టు నాయకులను సానుభూతి పరులను, ప్రజలను పెద్ద ఎత్తున బూటకపు ఎకౌంటర్లో హత్య చేస్తున్నారని, ఈ హత్యాకాండను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి కల్తి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు డి. ప్రసాద్, ఏ ఐ కె యం ఎస్ జిల్లా నాయకులు భూక్యా హర్జా,సి పి ఐ నాయకులు ఐతా శ్రీరాములు,మాస్ లైన్ డివిజన్ నాయకులు జర్పులా సుందర్, తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా కార్యదర్శి ఎట్టి ప్రశాంత్ మాట్లడుతూ దేశంలో కొనసాగుతున్న ఆకలి చావులను పేదరికాన్ని నిర్మూలించడం ద్వారా దేశంలో ప్రశ్నించే అవకాశం లేకుండా చేయవచ్చు అని,అలా కాకుండా దేశంలో రోజురోజుకు పెరుగుతున్న అవినీతి, పేదరికం, దారిద్రం, ఆకలి చావులను నివారించకుండా ప్రశ్నించే వారిని ఎదురు కాల్పుల పేరుతో పట్టుకొని కాల్చి చంపుతున్నారని, ఇలాంటి దౌర్భాగ్య పరిస్థితిని ప్రజలు ప్రజాస్వామిక వాదులు ఖండించాలని,మావోయిస్టు నాయకుల నిర్మూలన ధ్యేయంగా బిజెపి ప్రభుత్వం పోలీస్ బలగాలను మోహరించి మావోయిస్టులపై యుద్ధం చేస్తూ అంతం చేస్తున్నాయని, లొంగుబాటు కోసం వచ్చిన నాయకులను కూడా పట్టుకొని కాల్చి చంపుతున్నారనే ప్రచారం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమం లో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి కల్తి వెంకటేశ్వర్లు, భూక్య నర్సింగ్,మాజీ సర్పంచ్ భూక్య కీరియా, బానోతు వెంకట్రావు, గూగులోతు రామ చంద్, బోడ మంచా,ఆంగోత్ బాలు, పివైఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి, నోముల భానుచందర్, భూక్య లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## చెకుముకి పోటీలో ఆరుగురు విద్యార్థినిలు జిల్లా స్థాయికి ఎంపిక

**టేకులపల్లి,నవంబర్ 21(జనంసాక్షి):**
జి హెచ్ ఎస్ టేకులపల్లి పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ లో టేకులపల్లి మండలానికి చెందిన ఆరుగురు విద్యార్థులు ప్రథమ స్థానం సాధించి జిల్లా స్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మెరుగు శ్రీనివాస్ తెలిపారు. ఇంగ్లీష్ మీడియంలో జి హెచ్ ఎస్ టేకులపల్లి విద్యార్థినులు ఎస్. హర్షిత ( పదవ తరగతి ),ఎండీ. జువేరియ ( 9వ తరగతి ),కె. షణ్మికి ( ఎనిమిదవ తరగతి ),తెలుగు మీడియం లో జడ్పీహెచ్ఎస్ బొమ్మనపల్లి విద్యార్దులు పి. సాయి తేజ్ ( పదవ తరగతి ), ఎస్ లాస్య( 9వ తరగతి ),బి. అకిరణ నందు( 8వ తరగతి ) నిర్వహించిన టాలెంట్ టెస్ట్ లో ప్రథమ స్థానం సాధించి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు.జిల్లా స్థాయికి ఎంపికైనఈ ఆరుగురు విద్యార్థినిలకు జి హెచ్ ఎస్ టేకులపల్లి ప్రధానోపాధ్యాయులు మెరుగు శ్రీనివాస్ చేతులు మీదుగా బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం. రంగారావు,పి. స్వరూప,పార్వతి పాల్గొన్నారు.





# గ్రామ పంచాయతీ ఎన్నికలకు సిపిఎం సిద్ధం కావాలి

## ❑ జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు



**చంద్రుగొండ, నవంబర్ 22 (జనంసాక్షి):** రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికలకు సిపిఎం శ్రేణులు పూర్తిస్థాయిలో సిద్ధం కావాలని సిపిఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. చంద్రుగొండ సిపిఎం కార్యాలయంలో శుక్రవారం జరిగిన చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి, జూలూరుపాడు మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం రాజీ లేని పోరాటాలు చేస్తోందని ఆయన పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పార్టీ యంత్రాంగం మొత్తం క్రమబద్ధంగా పని చేసి సిద్ధం కావాలని సూచించారు.వలస ఆదివాసులు, గిరిజనేతరులకు అటవీ హక్కుల చట్టం ప్రకారం పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మికులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేస్తామని తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలులో లేదని ఆయన విమర్శించారు. ఇందిరమ్మ ఇండ్లను నిరుపేదలందరికీ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నవంబర్ 26న ప్రజా సంఘాలు చేపట్టనున్న జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమా లకు సిపిఎం సంపూర్ణ మద్దతు తెలుపుతుందన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రేపాకుల శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు యాసా నరేష్, మండల కార్యదర్శులు పెద్దిన్ని వేణు, జంగిలి వెంకటరత్నం, మండల కమిటీ సభ్యులు ఐలూరి రామిరెడ్డి, రామడుగు వెంకటాచారి, పోట్రు వీరభద్రరావు, చల్లపల్లి రాజా, విప్పర్ల పెద్ద వెంకటేశ్వర్లు, దాసరి సీతారాములు, గోగుల తిరుపతిరావు పాల్గొన్నారు.





# ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట

**బూర్గంపహాడ్ నవంబర్ 21 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం గొమ్మూరు, సారపాక గోదావరి నదీ ప్రవాహ ప్రాంతం నుండి అక్రమ ఇసుక రవాణా జరుగుతున్న క్రమంలో సంబంధిత అధికారులు రవాణా మార్గంలో ట్రెంచ్ కొట్టించి అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేశారు. బూర్గంపహాడ్ తహసిల్దార్, స్థానిక ఎస్ ఐ మేడ ప్రసాద్ అదనపు ఎస్ఐ నాగవేక్షం వారి సిబ్బంది ఆధ్వర్యంలో అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్టలో భాగంగా గోదావరి వద్ద అక్రమ ఇసుక తరలించే మార్గాలలో జెసిబి మిషన్ సాయంతో ట్రెంచు తీయించారు. నిబంధనలకు విరుద్ధంగా ఎటువంటి అక్రమ రవాణాలు జరిగినా ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని, వారిపై కఠిన చర్యలు ఉంటాయని సంబంధిత అధికారులు తెలియజేశారు.



## ఘనంగా సీతారామచంద్రస్వామి వారి శాంతి కళ్యాణం

**సూర్యాపేట(జనంసాక్షి):**
జిల్లా కేంద్రంలోని శ్రీవేదాంత భజన మందిరంలో గురువారం రాత్రి సీతారామచంద్రస్వామి వారి కార్తీకమాస శాంతి కళ్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు.స్వామి అమ్మవార్లను ప్రత్యేక అలంకరణలు చేసి వేదబ్రాహ్మణుల మంత్రోచ్చారణల నడుమ కళ్యాణతంతును నిర్వహించారు.అనంతరం 1116 ప్రమిదలతో కార్తీక దీపోత్సవం,ఊంజల్‌సేవ నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలను అందించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు రాచర్ల వెంకటేశ్వర రావు, ప్రధాన కార్యదర్శి నకిరేకంటి నాగరాజు, కోశాధికారి సోమా అశోక్, దేవాలయ ప్రధాన అర్చకులు దరూరి సింగారాచార్యులు, రాఘవాచార్యులు, సభ్యులు జక్కుల గిరి, కక్కిరేణి భరత్, వేణు, వనమాల భిక్షపతి, ఓరుగంటి చంద్రశేఖర్, సోమా సుమన్, శీలా శంకర్, భరత్,రాజు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ పార్టీ సభ్యత నమోదు కార్యక్రమం

**బూర్గంపహాడ్ నవంబర్ 21 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం మోతే పంచాయతీ చింతగుంపు ఎస్టీ కాలనీలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 2026 సభ్యత్వం నమోదు కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు పేరాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ డిసెంబర్ 26 తేదీకి 100 సంవత్సరాలు పూర్తి చేసుకుని శతజయంతి ఉత్సవాలు ఖమ్మంలో ఘనంగా 5 లక్షల జనాభాతో 45 దేశాల ప్రతినిధులు హాజరవుతారని, పేదల పక్షాన పోరాడే పార్టీ సిపిఐ అని, ఎన్నో ఉద్యమాలలో ప్రజల కొరకు ప్రాణాలు అర్పించిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కి ఉందని, ప్రతి ఒక్కరూ డిసెంబర్ 26న ఖమ్మం బహిరంగ సభకు హాజరై విజయవంతం చేయాలని, సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ప్రజలు చూపించిన ఆదరణకు నాకు ఎంతో ఆనందంగా ఉందని పేరాల అన్నారు.

## తక్షణమే ఆపరేషన్ కగార్, ఎన్‌కౌంటర్లను ఆపాలి

**-సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పట్టణ కార్యదర్శి పగడాల శివ**

భూదాన్ పోచంపల్లి, నవంబర్ 21 (జనం సాక్షి):
చట్టాలు, కోర్టులు ఉన్నప్పటికీ అరెస్టు చేసిన వ్యక్తులను కోర్టుకు అప్పగించకుండా కాల్చిచంపడం రాజ్యాంగ విరుద్ధమని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పట్టణ కార్యదర్శి పగడాల శివ అన్నారు. కేంద్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం భూదాన్ పోచంపల్లి మండలం దంతూరు గ్రామంలో పార్టీ శ్రేణులు నిరసన కార్యక్రమం చేపట్టారు. బూటకపు ఎన్‌కౌంటర్లను, ఆపరేషన్ కగార్‌ను తక్షణమే నిలిపివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజావ్యతిరేక ఆపరేషన్ కగార్, ఎన్‌కౌంటర్లన్నీ ప్రభుత్వ హత్యలేనని, వాటిపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జి ఆధ్వర్యంలో న్యాయ విచారణ జరపాలని, మోడీ ప్రభుత్వం కొనసాగిస్తున్న మారణకాండను తక్షణమే ఆపాలని నినదించారు. ఈ కార్యక్రమంలో పోతగల్ల నర్సింహా, కొత్తబాబు యాదవ్, పాక లింగుస్వామి, పందుల సత్తయ్య, పాక కొండయ్య, పోలాజు సత్యనారాయణ, గంగదారి అంజయ్య, ఉయ్యాల శ్రీను, గంగదారి అశోక్, పోలాజు మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# మహా కుంకుమార్చన

- ○ 3000 మంది మహిళలచే గౌరీ పాడ్యమి కుంకుమ పూజలు
- ○ మహా అన్నదాన కార్యక్రమంలో 20వేల మందికి అన్నదానం







**ఖమ్మం, నవంబర్ 21 (జనంసాక్షి)**
ఖమ్మం శ్రీ భ్రమరాంబ సమేత గుంటు మల్లేశ్వర స్వామి దేవస్థానంలో శుక్రవారం గౌరీ పాడ్యమి సందర్భంగా మహా కుంకుమార్చన 3000 మంది మహిళలచే గౌరీ పాడ్యమి కుంకుమ పూజలు నిర్వహించారు. అనంతరం మహా అన్నదానం కార్తీక మాస ముగింపు గౌరీ పాడ్యమి పురస్కరించుకొని సుమారు 20వేల మందికి మహా అన్నదానం నిర్వహించడం జరిగింది.శివ కేశవులకు అత్యంత ప్రీతికరమైన కార్తీక మాస ముగింపు సందర్భంగా శ్రీ భ్రమరాంబ సమేత గుంటు మల్లేశ్వర స్వామి దేవస్థానంలో ఈ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాయకులు ఏ బ్లాక్ అధ్యక్షులు ఖమ్మం పట్టణ ఎర్రం బాలగంగాధర్ తిలక్, కార్పొరేటర్లు కన్నం వైష్ణవి, ఎల్లంపల్లి వెంకట్రావు, వాసంశెట్టి నరసింహారావు మహా అన్నదానాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా బాలగంగాధర్ తిలక్ మాట్లాడుతూ ప్రాచీనమైన స్వయంభు దేవస్థానమైన గుంటు మల్లేశ్వర స్వామి కార్తీక మాసం లో అనేక విశేష పూజలు అందుకుని చివరి రోజున మహా అన్నదానం ఆనవాయితీగా వస్తుందని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వాహణాధికారి చుండూరు రామకోటేశ్వరరావు , భక్త బృందం చైర్మన్ మాడిశెట్టి మదన్మోహన్, ఆలయ అర్చకులు దాములూరి కృష్ణ శర్మ, వీరభద్ర శర్మ, ఎగ్నిక బ్రహ్మ చిట్టా ఆంజనేయ శర్మ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బో జెడ్ల సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు బాణాల లక్ష్మణ్ తొగర భాస్కర్, లింగ స్వామి మధు, భక్త బృందం సభ్యులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## దమ్మపేట మండలం ముష్టిబండ గ్రామం వద్ద రోడ్డు ప్రమాదం

**దమ్మపేట నవంబర్ 21 (జనంసాక్షి):**
దమ్మపేట మండలం ముష్టిబండ గ్రామ శివారులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చింతలపూడి నామవరం గ్రామానికి చెందిన వ్యాను డ్రైవర్ అజాగ్రత్తతో ఆర్టీసీ బస్సును ఢీకొని పక్కనే ఉన్న విద్యుత్ స్తంభాలకు తగిలింది. ఈ ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులకు గాయాల పాలయ్యారు వెంటనే వారిని 108 వాహనం ద్వారా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ క్రమంలో వ్యాను తగలడం వల్ల 5 విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. దమ్మపేట మండలం విద్యుత్ శాఖ ఏఈ సాయికిరణ్ ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి తెలిపారు.

## మాదిగ వనభోజన మహోత్సవాన్ని విజయవంతం చేయండి

**మాదిగ జే.ఏ.సి. రాష్ట్ర ప్రచార కార్యదర్శి సిద్దెల.తిరుమలరావు**

**మణుగూరు, నవంబర్ 21 (జనంసాక్షి):**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని, రామచంద్ర డిగ్రీ కాలేజీ ఎదురుగా ఉన్న మామిడి తోటలో ఈ నెల 24న జరుగు మాదిగ వనభోజనాలకు మాదిగలు అధిక సంఖ్యలో పాలుగొని విజయవంతం చేయాలనిసిద్దెల తిరుమలరావు, పిలుపునిచ్చారు. సామూహిక భోజనం ఎక్కువ సంతృప్తిని ఇస్తోంది. మనందరి ఐక్యత తెలియని బలం చే కూరుస్తుంది. అందరూ కలిసినా చోట ఆనందం వెల్లువయ్యే అవ కాశం ఎక్కువగా ఉంటాయన్నారు. చిన్న పెద్ద గురువులు మేధావులు, యువకులు, ఉద్యోగులు, విద్యార్థులు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని మాదిగ వన భోజనాలను విజయవంతం చేయాలని కోరారు.

## ప్రథమ స్థానంలో త్రివేణి

**ఖమ్మం, (జనంసాక్షి):**



ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలకు చెందిన విద్యార్థులు చెకుముకి టాలెంట్ టెస్ట్ లో మండల స్థాయిలో ప్రథమ బహుమతిని పొంది జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. పదో తరగతి చెందిన రిషిత తొమ్మిదవ తరగతికి చెందిన సాయి దీక్షిత్ ఎనిమిదో తరగతికి చెందిన విజయ సహస్ర లు చెకుముకి టాలెంట్ టెస్ట్ లో ప్రథమ బహుమతిని పొంది జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ కి ఎంపికయ్యారు శాంతి నగర్ స్కూల్ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో జన విజ్ఞాన వేదికకు చెందిన కార్యకర్తలు విద్యార్థులకు బహుమతులు అందించారు. ప్రథమ బహుమతి పొందిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ లు అభినందించి భవిష్యత్తులో మరిన్ని విజయాలను సొంతం చేసుకోవాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీ కృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సమ సమాజ స్థాపనే కమ్యూనిజం లక్ష్యం

**టేకులపల్లి,నవంబర్ 21(జనంసాక్షి):**



అసమానతలు లేని సమసమాజ స్థాపనే అంతిమ లక్ష్యంగా భారత గడ్డపై ఎన్నో పోరాట ఉద్యమాలు నిర్వహిస్తూ వందేళ్లు పూర్తి చేసుకున్న భారత కమ్యూనిస్టు పార్టీ ( సిపిఐ ) ఖమ్మం పట్టణంలో జరిగే ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరుతూ సిపిఐ రాష్ట్ర ప్రచార జాతకు టేకులపల్లి మండల కేంద్రంలో సిపిఐ జిల్లా నాయకులు గుగులోతు రామచందర్ ఆధ్వర్యంలో స్వాగతం పలకడానికి శుక్రవారం స్థానిక సిపిఐ శ్రేణులు సిద్ధమయ్యారు. రాష్ట్ర ప్రచార జాతకు కేకులపల్లి, ఆళ్లపల్లి, గుండాల మండలాలకు చెందిన సిపిఐ నాయకులు, కార్యకర్తలు స్వాగతం పలికారు.

## సమస్యల వలయంలో దెందుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

○ డాక్టర్ గదిలోనే కాన్పులు ○ నూతన బిల్డింగ్ ఏర్పాటు చేయాలని ప్రజల వినతి

**మధిర, నవంబర్ 21 (జనంసాక్షి):**



మధిర మండలం దెందుకూరు గ్రామంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సమస్యల వలయంలో కొట్టిమిట్టాడుతుంది. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ప్రధానమైన లక్ష్యంతో 2018లో దెందుకూరులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. దాదాపు ఏడు సంవత్సరాలు గడుస్తున్న నేటికీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సొంత భవనం లేదు. ఒకవేళ అద్దెకు తీసుకుందామానుకున్నా గ్రామీణ ప్రాంతం కావడంతో అన్ని వసతులు కూడిన భవనం లభించడం లేదు. దీంతో వైద్య సిబ్బంది వైద్య సేవలు అందించేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు చేసేదేమీ లేక గతంలో దెందుకూరు గ్రామంలో రెండు గదులతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంలో పీహెచ్సీ ని ఏర్పాటు చేసి రోగులకు వైద్య సేవలు అందిస్తున్నారు. ఉప కేంద్రంలో ఉన్న రెండు ఇరుకు ఉన్నాయి. వాటిలో ఒక గదిలో డాక్టరు వైద్య సేవలు అందిస్తుండగా మరో గదిని రోగులకు ప్రథమ చికిత్స చేసేందుకు ఉపయోగిస్తున్నారు. కాన్పులు కోసం ఆసుపత్రికి వచ్చే గర్భిణీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పురిటి నొప్పులతో ఆసుపత్రికి వచ్చిన గర్భిణీలు ఆసుపత్రిలో సరైన వసతి లేక అనేక అవస్థలు పడుతూ వైద్య సేవలు పొందుతున్నారు. నార్మల్ డెలివరీ చేయాలంటే డాక్టర్లు కూడా అనేక అవస్థలు పడుతున్నారు. ఆస్పత్రిలో ఆపరేషన్ థియేటర్ లేకపోవడంతో డాక్టర్ గదిలోని అప్పటికప్పుడు బెడ్ ఏర్పాటు చేసి కాన్పులు చేస్తున్నారు. దెందుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ప్రతిరోజు 80 నుండి 100 వరకు రోగులు వస్తున్నారు. వారిలో ఎవరికైనా సీరియస్ గా ఉండి ఇన్ పేషెంట్లుగా ఉంచుకొని వైద్య సేవలు అందించేందుకు ఆసుపత్రిలో ఎటువంటి వసతులు లేవు. దీంతో వైద్యులు సీరియస్ కేసులను పది కిలోమీటర్ల దూరంలో ఉన్న మధిర ప్రభుత్వ ఆసుపత్రికి పంపిస్తున్నారు. గత మూడేళ్లలో దెందుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 121 సాధారణ కాన్పులు చేశారు. దెందుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో మూడు పల్లె దవాఖానాలు ఒక బస్తీ దవాఖాన రెండు సబ్ సెంటర్లు ఉన్నాయి. వాటిలో ఖమ్మంపాడు సబ్ సెంటర్ శిథిలావస్థకు చేరుకుంది. పేద ప్రజలు అత్యధికంగా వైద్య సేవలు పొందే ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సదుపాయాలు కల్పించాలని, దెందుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సొంత బిల్డింగు ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

○ టీ.డబ్ల్యూ.జే.ఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం

○ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతానని హామీ ఇచ్చిన అడిషనల్ కలెక్టర్ టి.శ్రీనివాసరెడ్డి

**ఖమ్మం, నవంబర్ 21, (జనంసాక్షి) :**
జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ టీ.డబ్ల్యూ.జే.ఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం ఉదయం అడిషనల్ కలెక్టర్ పిన్ రెడ్డి శ్రీనివాసరెడ్డిని టీడబ్ల్యూజేఎఫ్ ప్రతినిధి బృందం కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో పాత పద్ధతిలో ఇండ్ల స్థలాలు వచ్చే అవకాశం లేనందున ప్రభుత్వం కొత్త నియమ నిబంధనలు రూపొందించి సమస్యను పరిష్కరించాలని కోరారు. జిల్లా కేంద్రమైన ఖమ్మంలో గత ప్రభుత్వం స్థలం కేటాయించిందని గుర్తు చేస్తూ కొత్త నిబంధనలతో జిల్లా కేంద్రమైన ఖమ్మంతో పాటు అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాల్లో అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన హెల్త్ కార్డులు హైదరాబాద్ లోని నిమ్స్ మినహా ప్రైవేటు కార్పొరేట్ ఆసుపత్రులు గౌరవించడం లేదని తెలిపారు. ప్రభుత్వం ఉద్యోగులకు హెల్త్ కార్డులు ఇచ్చేందుకు కొత్త నిబంధనలు రూపొందిస్తున్నందున వాటిని జర్నలిస్టులకూ వర్తింపజేయాలని, కాంట్రిబ్యూషన్ కూడా ప్రభుత్వమే భరించాలని విజ్ఞప్తి చేశారు. ఏడాదిన్నరగా పాత అక్రిడిటేషన్లకే స్టిక్కర్లు వేసి కొనసాగిస్తున్నారని దీంతో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల్ని వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా కొత్తగా అక్రిడిటేషన్ల కమిటీలు ఏర్పాటు చేసి వెంటనే అర్హులైన జర్నలిస్టులందరికీ కొత్తగా అక్రిడిటేషన్లను అందించాలని కోరారు. జర్నలిస్టులపై దాడులను అరికట్టేందుకు రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో పోలీసు, రెవెన్యూ, సమాచార, జీఎడి శాఖలతో కలిపి హైపవర్ కమిటీలను నియమించాలని కోరారు. కార్మిక శాఖలో ఉన్న త్రైపాక్షిక కమిటీలను ప్రకటించి సమావేశాలు ఏర్పాటు చేయడం ద్వారా కలం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు పల్లా కొండలరావు, కోశాధికారి తేనె వెంకటేశ్వర్లు, స్టేట్ కౌన్సిల్ సభ్యులు సాతుపాటి రామయ్య, బోయినపల్లి అంజయ్య, నాయకులు కందికొండ శ్రీనివాస్, చేబ్రోలు నారాయణ, కె.శ్రీనివాస్, ఋషి, షరీఫ్, మందా సత్యానందం పాల్గొన్నారు.





## చెకుముకి ప్రతిభా పరీక్షలో జిల్లా స్థాయికి ఎంపికైన గుర్రంపోడు గౌతమ్ స్కూల్ విద్యార్థులు..

**గుర్రంపోడు నవంబర్ 21( జనంసాక్షి)**
గుర్రంపోడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జన విజ్ఞాన వేదిక వారి ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముకి ప్రతిభా పరీక్షల్లో గౌతమ్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ గుర్రంపోడు బ్రాంచికి చెందిన 8వ తరగతి విద్యార్థిని షేక్ జుబియా నాజ్, 9వ తరగతి విద్యార్థిని మిట్టపల్లి అక్షయ,10 వ తరగతి విద్యార్థిని ఇటికాల దీక్షిత లు చెకుముకి ప్రతిభా పరీక్షల్లో మండల ప్రథమ స్థాయిలో గెలుపొంది జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఎంపికైన వారికి మండల విద్యాధికారి నోముల యాదగిరి ప్రశంసా పత్రాలను అందజేశారు. చెకుముకి ప్రతిభా పరీక్షలో జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులను, విద్యార్థులను తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను సహకరించిన తల్లిదండ్రులను గౌతమ్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ నింబారి రమేష్ రెడ్డి,కరస్పాండెంట్ శిరీషా రెడ్డి, గుర్రంపోడు బ్రాంచ్ ప్రిన్సిపాల్ రాచెల్ నాలో అభినందించారు. చెకుముకి ప్రతిభా పరీక్షలు నిర్వహించిన వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుర్రంపోడు గౌతమ్ స్కూల్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు రాజశేఖర్ రెడ్డి,వెంకట్ రెడ్డి, యాదగిరి,నాగరాజు,రమేష్, గాయత్రి,పవన్,యమున తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో ముదిరాజులకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి

**హాలియా, నవంబర్ 21 జనంసాక్షి:** ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా హాలియాలో శుక్రవారం జరిగిన తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర ఉపాధ్యక్షులు పిడిగం నాగయ్య ముదిరాజ్ మాట్లాడారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో ముదిరాజులకు ప్రకటించిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.జీవో నెం.15 (2009) ను పునరుద్ధరించి ముదిరాజులను బీసీ-డి నుంచి బీసీ-ఎ కేటగిరీకి మార్చాలని, ముదిరాజ్ కార్పొరేషన్‌కి 1,000 కోట్లు కేటాయించాలని, మత్స్య కోఆపరేటివ్ ఫెడరేషన్‌కు వెంటనే ఎన్నికలు నిర్వహించాలని కోరారు. అలాగే బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు.ముదిరాజ్ మహాసభ ఆవిర్భావం నుంచి గత 11 సంవత్సరాలుగా ముదిరాజులు, మత్స్యకారుల సంక్షేమం కోసం అనేక పోరాటాలు చేసి సంక్షేమ పథకాలు అమలు చేయించామని ఆయన గుర్తుచేశారు. రాష్ట్ర అధ్యక్షులు మరియు శాసన మండలి వైస్ చైర్మన్ డా. బండ ప్రకాష్ ముదిరాజ్ నాయకత్వంలో హక్కుల సాధన కోసం మహాసభ మరోసారి ఉద్య మించడానికి సిద్ధమైందని తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు నాశ బోయిన వెంకటేశ్వర్లు ముదిరాజ్, హాలియా పట్టణ అధ్యక్షులు పుట్ట దుర్గారావు ముదిరాజ్, అనుముల మండల అధ్యక్షులు ఎలకాని వెంకటేశ్వర్లు ముదిరాజ్, మహాసభ సీనియర్ నాయకులు తూటిపల్లి లక్ష్మణ ముదిరాజ్, తూటిపల్లి ఏడుకొండలు ముదిరాజ్, ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు దుగ్యాల రాములు ముదిరాజ్, నియోజకవర్గ కార్యదర్శి లింగంపల్లి శ్రీను ముదిరాజ్, పెరుమల భద్రయ్య ముదిరాజ్, దేవన బోయిన రాజేష్ ముదిరాజ్, పుట్ట శీను ముదిరాజ్, తుటిపెల్లి సైదులు ముదిరాజ్, సాయి ముదిరాజ్, వంశీ ముదిరాజ్, ఉద్యోగుల సంఘం నాయకులు పిట్టల



నరసింహ ముదిరాజ్, పెద్దగూడెం సొసైటీ చైర్మన్ మర్రి బాలయ్య ముదిరాజ్, మాజీ సర్పంచ్ సలహాదారు దయ్యాల పవన్ ముదిరాజ్, వాకిటి రామకృష్ణ ముదిరాజ్, నాశనబోయిన శీను ముదిరాజ్, మర్రి చెన్నయ్య ముదిరాజ్, శివ ముదిరాజ్, దుర్గయ్య ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# గీత పనివారల సంఘ రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలి

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** నేడు హైదరాబాదులో జరిగే తెలంగాణ గీత పనివారల సంఘం రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని గీత పనివారల సంఘం రాష్ట్ర కార్యదర్శి బొమ్మగాని శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.రాష్ట్రంలో లక్షలాది వెనుకబడిన గౌడ కులస్తులు గీత వృత్తిలో జీవిస్తున్నారని అన్నారు.1957 లో మహబూబాబాద్ మండలం గార్ల గ్రామంలో బొమ్మగాని ధర్మభిక్షం నేతృత్వంలో గీత పని వారల సంఘ ఆవిర్భవించిందని అన్నారు.ఆనాటి నుండి రెండు తెలుగు రాష్ట్రాల్లో గీత పనివారలను సమీకరించి కల్లుగీత వృత్తిలో కాంట్రాక్టు, హర్రాజు విధానానికి వ్యతిరేకంగా పోరాడినట్లు తెలిపారు.కల్లు సొసైటీలు కావాలని, త్రివిధ పన్నుల విధానం రద్దు చేయాలని, వన పెంపకానికి భూమి, వృత్తిలో మరణించిన వారికి ఎక్స్ గ్రేషియా, వృద్ధాప్యం పెన్షన్ ఇవ్వాలని, వృత్తి ఆధునికరణ పరిశ్రమగా రూపకల్పన చేయాలని ఎన్నో పోరాటాలు నిర్వహించినట్లు గుర్తు చేశారు. ప్రకృతి పానీయం కల్లు, నీరాలను ప్రోత్స హించా ల్సింది పోయి మద్యం బెల్టుల



దుకాణాలు రాజ్యమేలు తున్నాయని అన్నారు. రాష్ట్రంలో గీత కార్మికులకు చెల్లించ వలసిన 13 కోట్ల రూపాయలు పైగా శాంక్షన్ అయిన డబ్బులను కూడా విడుదల కాకపోవడం వల్ల చెట్ల పై నుండి మరణించిన కుటుంబాలు, గాయా లపాలైన కుటుంబాలు కష్టాల కడలి ఈదుతున్నారని అన్నారు. ట్యాంక్ బండ్ పై మాజీ ఎంపీ బొమ్మగాని ధర్మభిక్షం కాంస్య విగ్రహం ఏర్పాటు చేయాలని, సూర్యాపేట జిల్లాకు ధర్మభిక్షం పేరు పెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ రాష్ట్ర సదస్సుకు అధిక సంఖ్యలో గీత కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు వెంటనే దుప్పట్లు, స్వెట్టర్లు ఇవ్వాలి

**హాలియా, నవంబర్ 21 జనంసాక్షి:** రాష్ట్రంలో చలి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు చలికి తట్టుకునే దుప్పట్లు, స్వెట్టర్లు అందించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. నాగార్జునసాగర్ డివిజన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అనుముల మండల ఎమ్మార్వో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు అకారపు నరేష్ మాట్లాడుతూ సంక్షేమ వసతి గృహాల్లో సొంత భవనాలు కొన్నిచోట్ల లేకపోవడం, ఉన్న భవనాల్లోనూ కిటికీలు, డోర్లు సరిగా లేకపోవడంతో విద్యార్థులు చలికి తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. అద్దె భవనాల్లో ఉంటున్న పేద, మధ్య తరగతి విద్యార్థుల పరిస్థితి మరింత దారుణంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.చలి కారణంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ హాస్టళ్లు, గురుకులాలు, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలల్లో విద్యార్థులు జలుబు, దగ్గు, జ్వరాలకు గురవుతున్నారని పేర్కొన్నారు. వారికి వేడి నీటి సౌకర్యం తక్షణం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని, జిల్లా కలెక్టర్‌ను కోరారు. అవసరమైతే కలెక్టర్ ప్రత్యేక నిధుల ద్వారా అయినా దుప్పట్లు, స్వెట్టర్లు అందించాలని సూచించారు. డిమాండ్లను అమలు చేయకపోతే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులను ఐక్యం చేసి ఆందోళన చేపడతామని నరేష్ హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి కోరే రమేష్, ఉపాధ్యక్షులు వర్షిత్, రవి, చందు, వెంకట్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.



# విద్యార్థులు మంచి ఆలోచన దృక్పథాన్ని కలిగి ఉండాలి

## మండల విద్యాధికారి భూక్య సైదా నాయక్

**హుజూర్ నగర్ నవంబర్ 21 (జనంసాక్షి):** విద్యార్థులు మంచి ఆలోచన దృక్పథాన్ని కలిగి ఉండాలిని, శాస్త్రీయ ఆలోచనలను పెంపొందించుకోవాలని మండల విద్యాధికారి భూక్య సైదా నాయక్ అన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల హుజూర్ నగర్ నందు జన విజ్ఞాన వేదిక సూర్యాపేట జిల్లా వారి ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి ప్రతిభాపాటవ పరీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి భూక్య సైదా నాయక్ పాల్గొని మాట్లా డుతూ విద్యార్థులకు చదువుతోపాటు వారి ఎదుగుదలకు ప్రతిభాపాటవ పరీక్షలు కూడా కీలకమేనని అన్నారు. జనవిజ్ఞాన వేదిక సమాజం పట్ల చేస్తున్నటు వంటి కృషిని అభినందించారు. మండల స్థాయిలో ప్రభుత్వ పాఠశాల తెలుగు మీడియం విభాగంలో ప్రథమ బహుమతి జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల హుజూర్ నగర్, ప్రభుత్వ పాఠశాల ఇంగ్లీష్ మీడియం విభాగంలో ప్రథమ బహుమతి జడ్పీహెచ్ఎస్ అమరవరం ద్వితీయ బహుమతి బాలికోన్నత పాఠశాల హుజూర్ నగర్ ప్రైవేటు పాఠశాలల విభాగంలో ప్రథమ బహుమతి గ్రీన్ వుడ్ పాఠశాల ద్వితీయ బహుమతి శ్రీ చైతన్య పాఠశాల రెసిడెన్షియల్ విభాగంలో ప్రథమ బహుమతి మైనారిటీ గురుకుల పాఠశాల ద్వితీయ బహుమతి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు సాధించారు. మండల స్థాయిలో విజయం సాధించిన విద్యార్థులకు మేమెంటోలతో పాటు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి కలకుంట్ల సైదులు, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు దాడి నర్సిరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు తాతరాజు శ్రీనివాస్, ఉపాధ్యాయులు జే ప్రసాద్, కే శేషగిరి, ఆర్ అన్వేష్, ఎస్ వెంకటయ్య, యాదగిరి, నర్సయ్య, అత్తి వెంకటేశ్వర్లు, నెహ్రూ నాయక్, రామకృష్ణ, ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.




# అనుముల మండల చెకుముకి సైన్సుసంబరాల్లో వీఎస్ఆర్ విద్యార్థులకు ప్రథమ బహుమతి

**హాలియా, నవంబర్ 21 జనంసాక్షి:** అనుముల మండల స్థాయి చెకుముకి సైన్సు సంబరాలు%-%2025 పోటీలో వీ ఎస్ ఆర్ పాఠశాల విద్యార్థులు ప్రథమ బహుమతిని సాధించారు. బి.లోహిత్ రెడ్డి (8వ తరగతి), కె.సింధు (9వ తరగతి), పి.వరుణ్ సందేశ్ (10వ తరగతి) ఈ పోటీలో ప్రతిభ కనబరుచారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ శివర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మా విద్యార్థులు మండలస్థాయిలో ప్రథమ బహుమతి సాధించడం పాఠశాలకు గర్వకారణం అని.. శ్రమ, క్రమశిక్షణ, గురువుల మార్గదర్శకత్వం వల్లే ఈ విజయం సాధ్యమైందని.. రాబోయే జిల్లా స్థాయి పోటీల్లో కూడా ఇలాగే మెరుగైన ఫలితాలు సాధిస్తారని ఆశిస్తున్నాం అని తెలిపారు.పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు విజేతలకు అభినందనలు తెలిపారు.



# గ్రామస్తుల కోరికపై బీటీ రోడ్ మరమ్మతులు చేసిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్..

**హాలియా, నవంబర్ 21 జనంసాక్షి:** త్రిపురారం మండలం కామారెడ్డిగూడెం%-%కంపాలపల్లి మధ్య రెండు కిలోమీటర్ల బీటీ రోడ్డును గ్రామస్తుల అభ్యర్థనపై బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్న స్వప్రయత్నంతో మరమ్మతులు చేపట్టారు. సుమారు నలభై వేల రూపాయల



వ్యయంతో రహదారి గుంతలను భర్తీ చేసి ప్రయాణానికి అనుకూలంగా మార్చించారు.మహంకాళమ్మ కుంట అలుగు నీరు వెళ్ళే వద్ద ఏర్పడిన భారీ గుంతల్లో మట్టి వేసే పనులను కూడా పాండన్న సమకూర్చారు. గ్రామస్తులు అడుగుతూనే స్పందించి సమస్యను పరిష్కరించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.గ్రామస్తులు మాట్లాడుతూ "పాలకులు చేయలేని పనిని పాండన్నకు చెప్పగానే పూర్తి చేశారు. మా సమస్యలకు అండగా నిలబడ్డారు. గ్రామ అభివృద్ధికి చేస్తున్న సహకారం అభినందనీయం. హృదయపూర్వక ధన్యవాదాలు" అని పేర్కొన్నారు.

# అసిస్టెంట్ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ పి.మౌనిక ఐపిఎస్ బదిలీ



దేవరకొండ అసిస్టెంట్ సూపరిడెంట్ ఆఫ్ పోలీస్ (ఏఎస్పీ 2002 )గా పి. మౌనిక ఐపీఎస్ శుక్రవారం బదిలీ అయ్యారు. ఈ సంవత్సరం జనవరి 1 తేదీ న బాధ్యతలు స్వీకరించిన మౌనిక ఆదిలాబాద్ కు బదిలీ అయ్యారు. నిరంతరం శాంతి భద్రత పరిరక్షణ, నేరాల నియంత్రణ విషయంలో ఎటువంటి రాజీ పడకుండా విధులు నిర్వహించారు. దొంగ తనాలపై వారి వారు ప్రత్యేక దృష్టి సారించేవారు. నేరాలు, చట్టవ్యతిరేక/ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా, ప్రోత్సహించినా శాంతి భద్రత లకు మరియు ప్రజాశాంతికి విఘాతం కలిగించే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకునేవారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణపై,ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించే విషయం పై ప్రత్యేక దృష్టి పెట్టారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకొని, ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు 24 గంటలు అందుబాటులో ఉండే వారు.మత కలహాలతో శాంతి భద్రతలకు విగాథం కలిగిస్తే ఎవరిని ఉపేక్షించకుండా అందరి సహకారంతో దేవరకొండను నేర రహితంగా నిలిపేందుకు, పోలీసులు సేవాభావంతో ప్రజలకు మరింత చేరువ చేసేందుకు కృషి చేసారు.

జనంసాక్షి , దేవరకొండ

# ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం

**చింతపల్లి, నవంబర్ 21 (జనంసాక్షి)** తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 11వ వార్షికోత్సవ వేడుకలను మరియు ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం పురస్కరించుకొని దేవర కొండ నియోజకవర్గం వ్యాప్తంగా ప్రతి మండలంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ జెండా ఎగురవేసి ఉత్సవాలు నిర్వహించుకున్నారు. అందులో భాగం గా చింతపల్లి మండలంలో కుర్మేడు, చింతపల్లి, నసర్లపల్లి గ్రామా లలో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు తెలంగాణ ముదిరాజ్ మహాసభ దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు బుడిగ వెంకటయ్య ముదిరాజ్, యువజన విభాగం నియోజకవర్గం అధ్యక్షులు మొక్తాల శేఖర్ ముదిరాజ్ లు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ముదిరాజు లందరు కలసి కట్టుగా ఉండి తమ హక్కుల సాధనకై పోరాటం చేయాలని సూచించారు. ముదిరాజుల జనాభా ప్రాతిపదికన రాజకీయంగా, ఉద్యోగ పరంగా రిజర్వేషన్లు సాధించేవరకు పోరాటం చేయాలి అన్నారు. 2009 సంవత్సరంలో అప్పటి వైయస్సార్ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 15 ప్రకారం ముదిరాజులను బిసిడి నుండి బిసిఎ లోకి మార్చాలన్నారు . మత్స్యకారుల భరోసా కార్యక్రమం ప్రారంభించి ప్రతి సొసైటీకి ఉచిత చేప పిల్లలకు బదులుగా నగదు బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. మత్స్య శాఖకు 3000కోట్లు కేటాయించి వివిధ రకాల పథకాల ద్వారా మత్స్యకార కుటుంబాలను ఆదుకోవాలన్నారు.. తెలంగాణ మత్స్య అభివృద్ధి కోసం తెలంగాణ మత్స్య కోపరేటివ్ ఫెడరేషన్ ఎన్నికలు వెంటనే జరిపి చైర్మన్ మరియు పాలకమండలి నిర్మించాలన్నారు. గ్రామ మరియు జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల ఎన్నికలు వెంటనే నిర్వహించాలి అని వారు డిమాండ్ చేశారు. ముదిరాజ్ మత్స్యకారులకు 50 సంవత్సరాలకు వృద్ధాప్య పింఛన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల యువజన విభాగం అధ్యక్షులు



పోలేమోని చంద్రశేఖర్, నాయకులు కాటేమోని శ్రీశైలం, మేకల దేవేందర్, గడిగంటి పాపారావు, పోలేమోని యాదయ్య, యాట ప్రసాద్, శ్రీను, రాజు, సైదులు, జంగయ్య, సుధాకర్, శివయ్య, వెంకటేష్, మధు ఆంజనేయులు, శివ, వెంకటేష్, కుమార్, విష్ణు, గోవర్ధన్, రాణెమ్మ, కార్తీక్ లతోపాటు గ్రామ పెద్దలు చిన్న సోమప్ప, గాదరి జంగయ్య, రాములు, సాలయ్యలు పాల్గొన్నారు.

## పేరూరు హై లెవెల్ వంతెనకు భూమి పూజ



**హాలియా నవంబర్ 21 జనంసాక్షి :** మండలంలోని పేరూరు సోమసముద్రం చెరువు అలుగుపై ఉన్న హై లెవెల్ వంతెన నిర్మాణం కోసం శుక్రవారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కుందూరు వెంకట్ రెడ్డి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత భారీ వర్షాలతో సోమసముద్రం చెరువు అలుగు లో లెవెల్ వంతెన తెగిపోవడంతో నూతన హై లెవెల్ వంతెన నిర్మాణం కోసం స్థానిక ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి రూ. 25 లక్షల రూపాయలు మంజూరు చేయించినట్లు తెలిపారు. యుద్ధ ప్రాతిపదికన హై లెవల్ వంతుల నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు. అంతకుముందు పేరూరు సోమసముద్రం చెరువులో చేప పిల్లలను వదిలారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి కాకునూరు నారాయణ గౌడ్ తహసీల్దార్ రఘు జిల్లా యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు గౌనీ రాజా రమేష్ యాదవ్ ఆర్ అండ్ బి డిఈ సతీష్, ఆర్ ఐ నవీన్, రాజేందర్ రెడ్డి, మాజహార్ సుధాకర్ రెడ్డి, ఆంజనేయులు, రిక్కల కొండారెడ్డి, రామలింగయ్య, జానీ పాష గౌస్ మియా,శోభన్ బాబు, యూసుఫ్, అస్గర్, పొదిల కృష్ణ పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## ఆడపిల్లల పట్ల వివక్షత ఉండకూడదు

**తల్లిదండ్రులు ఆడ, మగ అని తేడా లేకుండా సమానంగా పెంచాలి..**

**బేటి బచావో, బేటి పడావో**

**దేవరకొండ, నవంబర్ 21(జనం సాక్షి)** మహిళలు వంటింటికే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, వారిని ప్రోత్సహిస్తే ఆకాశమే హద్దుగా విజయాలు సాధిస్తారని దేవరకొండ ఐ సి డి ఎస్ సూపర్వైజర్ నేనావత్ రాదా తెలిపారు. శుక్రవారం మండలంలోని తాటికోల్ జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్లో బేటి బచావో బేటి పడావో ప్రోగ్రాం నిర్వహించారు. ప్రతి ఒక్కరూ నేటి పోటీ ప్రపంచంలో నిలబడా లంటే ఒక నిర్దిష్టమైన లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో, ఏకాగ్రతతో, పట్టుదలతో చదివితే భవిష్యత్తు బంగారు మయం అవుతుందని, భయం వీడితే విజయం సొంతం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం బక్కయ్య, ఉపాధ్యాయ బృందం అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.




## ఘనంగా గులాం రసూల్ 10వ వర్ధంతి

**చౌటుప్పల్, నవంబర్ 21(జనంసాక్షి)** ప్రజా ఉద్యమాలలో, పేద ప్రజల పక్షాన నిలిచిన గొప్ప నాయకుడు గులాం రసూల్ అని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి కొనియాడారు. శుక్రవారం గులాం రసూల్ 10వ వర్ధంతిని పట్టణ కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గులాం రసూల్ సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ గా రెండుసార్లు జడ్పీటీసీగా, ఎంపీటీసీగా ప్రజలకు విశేష సేవలందించారన్నారు. ముఖ్యంగా రాచకొండ ఫీల్డ్ ఫైరింగ్ రేంజ్ కు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో రసూల్ అగ్రభాగాన నిలిచారని, వేలాది ఎకరాల పేదల భూములను కాపాడడంలో ఆయన పోషించిన పాత్ర మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మున్సిపల్ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండూరి వెంకటేష్, నాయకులు టంగుటూరు రాములు, రొండి నర్సింహా, బద్దుల సుధాకర్, ఉబ్బు దర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## ఖుదాభక్ష్‌పల్లి గ్రామంలో ఘనంగా ప్రపంచ మత్స్యకార దినోత్సవం వేడుకలు

**మర్రిగూడ, నవంబర్ 21(జనంసాక్షి)** మర్రిగూడ మండలంలోని ఖుదాభక్ష్‌పల్లి గ్రామంలో ప్రపంచ మత్స్యకార సంఘం దినోత్సవంను పురస్కరించుకుని ముదిరాజ్ సంఘం జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ అధ్యక్షుడు యాట యాదగిరి, మాజీ ఎంపీటీసీ సిరగోని బలరాం, కార్యదర్శి పొట్టగిరి, ఉపాధ్యక్షుడు బట్టు రవి, డైరెక్టర్ కారింగు శ్రీశైలం, కారింగు కొండలు, సిరగోని వెంకటేష్, సొసైటీ సభ్యులు సిరగోని



గణేష్, దాసరి శ్రీకాంత్, జిలగోని కిరణ్, పొట్ట నరసింహ, పొట్ట బుగ్గయ్య, సిరగోని రమేష్, బట్టు శివ, దొంతరగోని రాజు, కారింగు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## చెకుముకి టెస్టు ప్రథమ స్థానంలో తేజ విద్యాలయ

**కోదాడ (జనంసాక్షి):** జనవిజ్ఞాన వేదిక హైస్కూలు స్థాయి విద్యార్థు లకు శాస్త్రీయ విజ్ఞానం మీద అవగాహన కల్పించడంలో భాగంగా చెకుముకి టాలెంట్ టెస్టు 2025 ను ప్రతి సంవత్సరం నిర్వహిస్తారు. దీనిలో పాల్గొనడానికి 8వ, 9వ,10వ తరగతుల విద్యార్థులు అర్హులు. పాఠశాల స్థాయిలో ప్రథమంగా వచ్చిన విద్యార్థుల టీం మండల స్థాయిలో పాల్గొంటాయి. శుక్రవారం కోదాడ మండల స్థాయిలో జన విజ్ఞాన వేదిక చెకుముకి టాలెంట్ టెస్టు పోటీలు ప్రభుత్వ బాలుర పాఠశాలలో జరిగాయి. కోదాడ స్థాయిలో 20 పైగా పాఠశాలలు నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. 40 మార్కులకు నిర్వహించిన ఈ పోటీల్లో తేజ విద్యాలయ విద్యార్థులు అన్నం హరిహర కుమార్ రెడ్డి , షేక్ అఫ్నాన్ , కర్నాటి శ్రీకర్ చక్రవర్తి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి 36 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచారు. జయ పాఠశాల విద్యార్థులు 31మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచారు తేజ విద్యాలయ చిన్నారులు ఆడుతూ పాడుతూ గణితం, సైన్స్ వంటి పోటీ విభాగంలో కూడా ప్రతిభ కనబరిచారని ప్రిన్సిపాల్ రమాదేవి, డైరెక్టర్ సోమిరెడ్డి , పౌండేషన్ ఇంచార్జ్ విజయకుమార్ మిగిలిన అధ్యాపకులు విజేతలైన విద్యార్థులను అభినందించారు.

## తుంగతుర్తి లో ఉచిత కరాటే శీతాకాల శిక్షణ శిబిరం

**తుంగతుర్తి నవంబర్ 21 (జనంసాక్షి)** తుంగతుర్తి మండల కేంద్రంలో నేటి నుండి శీతాకాల శిక్షణ శిబిరంలో ఉచిత కరాటే క్లాసులు నిర్వహిస్తున్నామని వాటిని సద్వినియోగం చేసుకోవాలని శిక్షణ శిబిరం కరాటే మాస్టర్ బొంకూరి అరుణ తెలిపారు, గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సుమన్ షోటోఖాన్ కరాటే అకాడమీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు మూడు నెలల పాటు కరాటే క్లాసెస్ ఉచితంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు ఇట్టి శిక్షణ శిబిరం సినీ హీరో సుమన్ తల్వార్ మరియు తమ గురువు మాస్టర్ బూడిద సైదులు ఆశీర్వాదాలతో ఈ ఉచిత శిక్షణ శిబిరం ప్రారంభిస్తున్నట్లు తెలిపారు ఈ శిక్షణ శిబిరం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల మరి చెట్టు దగ్గర ఉదయం 6:00 నుండి 7 గంటల వరకు నిర్వహిస్తున్నా మని ఆసక్తి కలిగిన విద్యార్థిని విద్యార్థులు ఇటువంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

